# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023

NAGARKURNOOL

పేజీలు : 12
PAGES




ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ మంత్రి నాగం

- గులాబీ గూటికి చేరిన నాగం జనార్దన్‌రెడ్డి
- వాడిపోయిన 'కమలం' : బీఆర్‌ఎస్‌లోకి మాజీ మంత్రి చంద్రశేఖర్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో హీటెక్కిన రాజకీయాలు



జీఎంఆర్‌కు టికెట్ రద్దు చేయాలంటూ కొత్తకోటలో నిరసన చేపడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

## బీఆర్‌ఎస్‌తోనే..

## తండాల అభివృద్ధి

- మూడో సారి అధికారంలోకి రావడం ఖాయం
- కాంగ్రెస్ ఎన్ని గ్యారెంటీలు పెట్టినా దండగే
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

8



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# ప్రతిపక్షాలకు ఝలక్

## కాంగ్రెస్‌కు షాక్‌మీద షాకులు

వివరాలు 4లో..

- 'చేయి' వదిలి 'కారు' ఎక్కుతున్న ప్రధాన నేతలు
- మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్
- రేవంత్‌పై దేవరకద్ర నాయకుల నిప్పులు
- 'జీఎంఆర్' టికెట్ రద్దు చేయాలని ఆందోళనలు
- అధిష్టానం నిర్ణయంపై తేరుకోని మేఘారెడ్డి
- వనపర్తిలో తన మద్దతుదారులతో సమావేశం

ప్రతిపక్ష పార్టీలకు షాక్ మీద షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులను ఖరారు చేసినప్పటి నుంచి అసంతృప్తి సెగలు రగులుతుండగా.. ఎంతటికీ చల్లారడం లేదు. కాంగ్రెస్, బీజేపీలను సీనియర్ నేతలు ఒక్కొక్కరుగా వీడి బీఆర్‌ఎస్ గూటికి చేరుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డబ్బులకు టికెట్లను అమ్ముకుంటున్నాడని, పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసిన తనను కాదని వేరేవారికి కేటాయించడంతో అసంతృప్తిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన గుర్రుగా ఉన్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖ విడుదల చేశారు. నాగంను బీఆర్‌ఎస్‌లోకి రావాలంటూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దేవరకద్ర నియోజకవర్గం నుంచి ప్రదీప్‌కుమార్ గౌడ్‌ను కాదని జి.మధుసూదన్‌రెడ్డికి కేటాయించడంతో ఆ పార్టీ నేతలు తిరుగుబాటుకు దిగారు. ఆయా మండలాల్లో కాంగ్రెస్ నేతలు ఎక్కడికక్కడ ఆందోళనలు, రాస్తారోకోలు చేస్తున్నారు. జీఎంఆర్‌కు టికెట్‌ను వెంటనే రద్దు చేయాలని.. లేకుంటే పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరిస్తున్నారు. వనపర్తి నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ మేఘారెడ్డి షాక్ నుంచి తేరుకోవడం లేదు. తన మద్దతుదారులతో సమావేశమై టీపీసీసీ చీఫ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించకుంటే స్వతంత్రంగా బరిలో దిగి.. చిన్నారెడ్డికి డిపాజిట్లు గల్లంతు చేస్తామని శపథం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ బీజేపీ టికెట్ కోసం మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ దరఖాస్తు చేసుకున్నా.. ఆయనను కాదని రాజకీయ అనుభవం లేని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కొడుకు మిథున్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో షాక్‌కు గురై పార్టీకి రాజీనామా చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ బండ ప్రకాశ్.. చంద్రశేఖర్‌ను బీఆర్‌ఎస్‌లోకి రావాలని ఆహ్వానించగా మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## ప్రగతి పథంలో..

## 'కల్వకుర్తి'

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక కల్వకుర్తి నియోజకవర్గంలో నవశకం ఆరంభమైంది. నాలుగు దశాబ్దాల నుంచి శిలాఫలకాలు, కాగితాలకే పరిమితమైన ఎంజీకేఎల్ఐని సీఎం కేసీఆర్ పరుగులు పెట్టించారు. పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయించడంతో 2017 నవంబర్‌లో కృష్ణా జలాలు కల్వకుర్తి బీడు భూములను ముద్దాడాయి. సాగుజలాలు నియోజకవర్గానికి వచ్చిన క్రమంలో వ్యవసాయ, దాని అనుబంధ పరిశ్రమల్లో ప్రగతి నిత్య కృత్యంగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెరగడంతో ఉపాధి అవకాశాలు చాలా వరకు మెరుగయ్యాయి. అభివృద్ధిలో నియోజకవర్గ రూపురేఖలు మారిపోతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఏర్పడిన అనంతరం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌గా అవతరించడం, డీఎస్పీ తదితర కార్యాలయాల ఏర్పాట్లు చకచకా జరిగిపోయాయి. బీసీ గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల ఏర్పాటుతో గురుకులాలకు హబ్‌గా మారింది. నియోజకవర్గ కేంద్రంలో వందపడకల దవాఖాన నిర్మాణానికి వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు భూమిపూజ చేయడంతోపాటు డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించడంతో వైద్య సేవలు మెరుగుపడ్డాయి. కల్వకుర్తి, ఆమనగల్ మున్సిపాలిటీలకు ప్రభుత్వం రూ.70 కోట్లు నిధులు మంజూరు చేయడంతో రోడ్లు, పార్కులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు పూర్తి చేయడంతో పట్టణ సాగబులు అద్దుకున్నాయి.

*- కల్వకుర్తి, అక్టోబర్ 29*

IV

- తెలంగాణ సిద్ధించాక మారిన బతుకులు
- 70వేల ఎకరాలకు ఎంజీకేఎల్ఐ సాగునీరు
- రెవెన్యూ డివిజన్‌గా అవతరణ
- బీసీ , ఏకలవ్య గురుకులాల ఏర్పాటు
- వంద పడకల దవాఖానకు భూమిపూజ
- డయాలసిస్ కేంద్రం ప్రారంభం

అత్యాధునిక వసతులతో నిర్మించిన కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయం

